ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 22-02-2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉత్తరప్రదేశ్‌లో మీరట్ మెట్రో రైల్ తో పాటు నమో భారత్ రైలును, 12 వేల 930 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.
2. మన పురాతన గ్రంథాలను , పురాతన జ్ఞానాన్ని , లిఖిత ప్రతులను కృత్రిమ మేధ సహాయంతో సంరక్షిస్తున్న తీరును మన్ కీ బాత్ లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు.
3. 'AI ఇంపాక్ట్ న్యూఢిల్లీ డిక్లరేషన్'కు 89 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు తమ మద్దతును తెలిపాయి.
4. టీ20 ప్రపంచకప్ సూపర్- 8 లో ఇంగ్లండ్ - శ్రీలంకపై 51 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్ - దక్షిణాఫ్రికా జట్ల మధ్య కొద్ది సేపటి క్రితం ప్రాంభమైన సూపర్ 8 మ్యాచ్ లో దక్షిణాఫ్రికా జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది.

**NEW PM-MEERUT**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని శతాబ్ది నగర్ నమో భారత్ స్టేషన్‌లో మీరట్ మెట్రోతో పాటు నమో భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శతాబ్ది నగర్ నుండి మీరట్ సౌత్ స్టేషన్ వరకు రైలులో ప్రయాణించారు. దాదాపు 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం మీరట్‌లో సుమారు 12,930 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టులు 'వికసిత్ ఉత్తరప్రదేశ్ ',

'వికసిత్ భారత్ ' లక్ష్యాలకు బలాన్నిస్తాయని పేర్కొన్నారు. బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్ పనితీరుకు ఈ కార్యక్రమమే నిదర్శనమని , అన్ని ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

బైట్ - PM

ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. నేడు ప్రారంభించిన ప్రాజెక్టులు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని హర్షం వ్యక్తం చేశారు.

NSD

**PM MANN KI BAAT**

న్యూఢిల్లీలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సదస్సులో మన దేశం వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని అద్భుతంగా ఆవిష్కరించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు మన్ కీ బాత్ 131వ సంచికలో ఆయన దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ ఇండియా శిఖరాగ్ర సమ్మేళనంలో కృత్రిమ మేధా రంగంలో దేశం అద్భుతమైన సామర్థ్యాలను ప్రపంచం దర్శించింది. ఈ సందర్భంగా మన దేశం మూడు మేడ్ ఇన్ ఇండియా ఏఐ మోడళ్లను కూడా ప్రారంభించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**బైట్ ... PM--3-MADE-IN-INDIA**

దేశంలో ఎంతో మంది విద్యార్థులకు ఇది వార్షిక పరీక్షల తరుణమని, విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ తమ లక్ష్యాలను సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పరీక్షా పే చర్చ కార్యక్రమం ద్వారా ఎంతో మంది విద్యార్థులను కలుసుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు.

**బైట్ ... ప్రధానమంత్రి – ఎగ్జామ్స్**

మన సంస్కృతిని గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి... మన పురాతన గ్రంథాలను , పురాతన జ్ఞానాన్ని, లిఖిత ప్రతులను కృత్రిమ మేధ సహాయంతో సంరక్షిస్తున్న తీరును, నేటి తరానికి అనుగుణంగా వాటిని మారుస్తున్న విధానాన్ని చూసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాయకులు ఆశ్చర్యపోయారన్నారు.

బైట్ ... **PM--CULTURE-PRESERVATION**

NSD

**INDIA AI IMPACT SUMMIT DECLARATION**

న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ఆమోదించిన 'AI ఇంపాక్ట్ న్యూఢిల్లీ డిక్లరేషన్'కు 89 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు తమ మద్దతును తెలిపాయి. ఆర్థిక వృద్ధి, సామాజిక ప్రయోజనాల కోసం కృత్రిమ మేధ ను వినియోగించుకోవడంపై అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న ఏకాభిప్రాయానికి ఈ సదస్సు నిదర్శనంగా నిలిచింది. ఆస్ట్రేలియా , ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, బ్రెజిల్, యూఏఈ, కెనడా, ఇజ్రాయెల్, బ్రిటన్, చైనా, జపాన్, అమెరికా, రష్యా, సౌదీ అరేబియా, సింగపూర్, బంగ్లాదేశ్ వంటి దేశాలు ఈ డిక్లరేషన్‌ను ఆమోదించాయి. శుక్రవారం న్యూఢిల్లీలో ముగిసిన ఈ సదస్సులో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. "సర్వజన హితాయ, సర్వజన సుఖాయ" అనే సూత్రం ఆధారంగా ఈ డిక్లరేషన్ ను రూపొందించారు. కృత్రిమ మేధ వల్ల కలిగే ప్రయోజనాలు మానవాళి అందరికీ సమానంగా అందాలని ఈ డిక్లరేషన్ పేర్కొంది.

NSD

**REV J&K TERRORIST**

జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో భద్రతా దళాలు జరిపిన దాడిలో ఇద్దరు పాకిస్థానీ ఉగ్రవాదులు హతమయ్యారు. 'ఆపరేషన్ త్రాషి-1 ' పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం విజయం సాధించింది. కిష్త్వార్ జిల్లా, ఛత్రూ బెల్ట్‌లోని పస్సర్‌కుట్ అటవీ ప్రాంతంలో నిషేధిత జైషే మహమ్మద్ సంస్థకు చెందిన ఇద్దరు పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నట్లు భద్రతా దళాలకు సమాచారం అంద డంతో భారత సైన్యం , జమ్మూ కాశ్మీర్ పోలీసులు , సిఆర్‌పిఎఫ్ దళాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. కొండ దిగువన ఉన్న ఒక ఇంట్లో దాక్కున్న ఉగ్రవాదులు , తనిఖీలకు వస్తున్న భద్రతా దళాలపై ఒక్కసారిగా కాల్పులు చేయడంతో అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాలుపులు జరపడంతో ఇద్దరు ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు.

NSD

**INDIA - BRAZIL POSTAL MOU**

తపాలా రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే దిశగా భారత్ , బ్రెజిల్ దేశాల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. భారత పర్యటనలో ఉన్న బ్రెజిల్ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి ఫ్రెడెరికో డి సిక్వురా ఫిల్హో , కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాల సమక్షంలో ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రాథమికంగా ఐదేళ్ల పాటు అమలులో ఉంటుందని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ తెలిపింది. తపాలా వ్యవస్థలను ఆధునీకరించడం, మారుమూల ప్రాంతాలకు తపాలా సేవలందించడం వంటి అంశాల్లో ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ ఒప్పందం ప్రతిబింబిస్తోందనీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

NSD

**INDIA - US AI OPPORTUNITY**

అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ జాకబ్ ఎస్ హెల్బర్గ్ కృత్రిమ మేధ పట్ల భారత్-అమెరికా అనుసరిస్తున్న ప్రో-ఇన్నోవేషన్ విధానాన్ని కొనియాడారు. సాంకేతిక ఆవిష్కరణలను మెరుగుపరిచేలా, పెట్టుబడులను ప్రోత్సహించేలా నియంత్రణ వ్యవస్థలను రూపొందించుకోవడానికి ఇరు దేశాలు 'ఏఐ ఆపర్చునిటీ' ద్వైపాక్షిక సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసినట్లు ఆయన ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. వృద్ధికి తోడ్పడే నియంత్రణ వాతావరణాన్ని ప్రోత్సహించడం ద్వారా ఏఐ ఆవిష్కరణలకు ఊతమివ్వాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల రెండు దేశాల్లోని బిల్డర్లు , సృష్టికర్తలు, స్టార్టప్‌లు, వాటికి మద్దతునిచ్చే ప్లాట్‌ఫారమ్‌లు వేగంగా తమ సామర్థ్యాన్ని పెంచుకోవడమే కాకుండా.. సురక్షితమైన , విశ్వసనీయమైన ఏఐ వ్యవస్థలను నిర్మించగలవని ఆయన అన్నారు.

NSD

**EVE.-T20-WC-CRICKET**

టీ20 ప్రపంచకప్ సూపర్- 8 లో ఇంగ్లండ్ జట్టు శ్రీలంకపై 51 పరుగుల తేడాతో విజయం సాధించింది. పల్లెకెలె వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 9 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక జట్టు 16.4 ఓవర్లలో 95 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.

కాగా, భారత్ - దక్షిణాఫ్రికా జట్ల మధ్య గుజరాత్ లోని నరేంద్రమోదీ స్టేడియంలో కొద్ది సేపటి క్రితం ప్రాంభమైన సూపర్ 8 మ్యాచ్ లో దక్షిణాఫ్రికా జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది.

NSD

**SHIVRAJ SINGH-TIRUMALA VISIT**

కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి , సుపరిపాలన అందించడానికి కట్టుబడి ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడు తూ... సమాజంలోని అన్ని వర్గాల కోసం సంక్షేమ పథకాలు , పారదర్శకమైన పాలన అందించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. అంతకుముందు రోజున తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

NSD

**ANDHRA PROGRAMME**

ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ అకాడమీ ( APJA) వేదికగా దివ్యాంగుల హక్కులు , వారి పట్ల అనుసరించాల్సిన విధానాలపై ఈరోజు న్యాయమూర్తులు , పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు శిక్షణ - అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జస్టిస్ రవినాథ్ తిల్హారీ ప్రారంభించారు. దివ్యాంగులకు సంబంధించిన కేసుల పరిష్కారంలో న్యాయమూర్తులు , ప్రాసిక్యూటర్లు పోషించాల్సిన పాత్రపై ఆయన ప్రసంగించారు.

NSD

**SWATI DP-I 22.02.2026**